## మొక్కలు నాటిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళి



**బుచ్చి జూన్ 5 (ప్రభాతవార్త)** : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బెజవాడ గోపాల్‌రెడ్డి పార్కు వద్ద చైర్‌పర్సన్ మోర్ల సుప్రజామురళీ, కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, పుట్టా లక్ష్మీకాంతమ్మ, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళీ మాట్లాడుతు ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడేందుకు మొక్కలు నాటాలని ఆమె పిలుపునిచ్చారు.ఎన్ని మొక్కలు నాటితే మనకు అంత మేలు జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా మెప్మా సిబ్బందితో కలిసి ఆమె ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో మెప్మా సిఐఒ నర్మద,తెలుగుదేశం నాయకులు తాళ్ళ నరసింహస్వామి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులున్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

### - ఆదాని కృష్ణపట్నం పోర్ట్ సీఈవో జగదీష్ పటేల్ పిలుపు



**ముత్తుకూరు, జూన్ 5, ప్రభాతవార్త** : ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అదాని కృష్ణపట్నం పోర్టులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థిరమైన భవిష్యత్తును నిర్మించడానికి ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తొలగించడానికి, తగ్గించడానికి, పునర్వినియోగం చేయడానికి, రీసైకిల్ చేయడానికి పునరాలోచించడానికి కృషి చేయాలన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ప్లాస్టిక్ సమస్య పరిష్కారం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న కమ్యూనిటీలను సమీకరించడానికి ఈ ప్రత్యేక రోజు ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యుఎన్ఈపి) నేతృత్వంలోని బీట్ ద ప్లాస్టిక్ పొల్యూషన్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని సిఇఒ పేర్కొన్నారు. అదాని కృష్ణపట్నం పోర్ట్ ఉద్యోగులు పర్యావరణ దినోత్సవ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు .అనంతరం ఉద్యోగులు పోర్ట్ పరిసర ప్రాంతంలో మొక్కలను నాటారు. అదాని కృష్ణపట్నం పోర్ట్ పర్యావరణ శాఖ నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు సిఇఒ బహుమతులు అందజేశారు. బీట్ ద ప్లాస్టిక్ పొల్యూషన్ అనే ఈ సంవత్సరం ఇతివృత్తం ఆధారంగా పోటీలు నిర్వహించడంతోపాటు ఉద్యోగులు కార్మికులకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదాని కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిలోనే పది లక్షల కోట్లు పెట్టుబడులు: చెంచల బాబు



**ఉదయగిరి, జూన్ 5, ప్రభాతవార్త** : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 10 లక్షల కోట్ల పెట్టుబ డులు రాష్ట్రానికి తీసుకొచ్చారని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ అన్నారు. గురువారం చెంచురామయ్య నగర్‌లో ఉన్న ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు వెన్నుపోటు దినం అనే పేరుతో కార్యక్రమం నిర్వహించడం అవివేకమని సిగ్గుమాలిన చర్య అని ఆయన పేర్కొన్నారు. బాబాయిని గొడ్డలివేటుతో చంపి తల్లిని చెల్లిని పక్కకు నెట్టేసి రాష్ట్రాన్ని 10 సంవత్సరాల వెనక్కి నెట్టేసి ఇప్పుడు వెన్నుపోటు దినం అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రిని విమర్శించడం సమంజసం కాదని హితవు పలికారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు మర్చిపోకుండా సూపర్ సిక్స్ పథకాలను అమలు పరుస్తూ ప్రజాభిమానం చూరగొన్నారు. అనటానికి ఉదాహరణ కడపలో జరిగిన మహానాడుకు ఐదు లక్షల మంది వస్తారని భావించిన తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అంతకంటే ఎక్కువ ప్రజలు కార్యకర్తలు మహానాడుకు హాజరై తమ మద్దతు ప్రకటించడం చారిత్రాత్మకమని అది చూసి ఓర్వ లేక వైసీపీ వాళ్ల వెన్నుపోటు కార్యక్రమం అంటూ తెరమీదకు వచ్చారని అన్నారు. గతంలో 200 రూపాయలు ఉన్న సామాజిక పెన్షన్ రూ.4వేలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని అది గుర్తుంచుకోవాలని సూచించారు. మహానాడులో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆరు శాసనాలు ప్రవేశపెట్టి ఏకగ్రీవ తీర్మాణం పొందేలా చేశారని తెలియజేశారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి రాష్ట్ర రాజధాని విశాఖ రైల్వే జోన్ కడప ఉక్కు వాటితో పాటు నిరుద్యోగ యువతను దృష్టిలో పెట్టుకుని ఎన్నో పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించే ప్రయత్నం ముమ్మరంగా చేస్తున్నారని, ఇప్పటికే 10 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రాన్ని తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని గుర్తించాలని ఆయన అన్నారు. ఉదయగిరిన ఇయోజకవర్గ విషయానికొస్తే యువకులు శాసనసభ్యులు కాకర్ల సురేష్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఉదయగిరి దుర్గం టూరిజం అభివృద్ధి అయితేనేమి లక్షలాది రూపాయలతో ప్రతి గ్రామంలోనూ సిమెంటు రోడ్లు అయితేనేమి చెంచురామయ్య జలాశయ అభివృద్ధికి నిధులు పక్కా గృహాలు , నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకై ప్రత్యేక దృష్టి ఇవ్వన్నీ చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారని రాజకీయాలతో పని లేకుండా అర్హత మాత్రమే ఉంటే చాలు అన్న నినాదంతో ముందుకు వెళ్తే శాసనసభ్యులు కాకర్ల సురేష్ అని ఆయనకు అన్ని విధాల సీనియర్ నాయకులు సహకరిస్తున్నారని నియోజకవర్గ అభివృద్ధి ఐదేళ్లలో సంపూర్ణంగా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న, మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, సంధాని, మాజీ కన్వీనర్ బొజ్జ నరసింహులు, శ్రీరాములు, ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్లిపోగు రాజా, అంబటి మస్తాన్ యాదవ్, ఉడత సుమన్ యాదవ్, కొండయ్య, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర మా నాన్నది



**నెల్లూరు రూరల్, జూన్ 5, ప్రభాతవార్త** : నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రివర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజిత మీడియాతో మాట్లాడారు. వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి, వాడవాడల నుండి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి, వారి నిరసనను తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తవుతున్నా, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. అరకొరగా పథకాలు అందిస్తూ, ప్రజలను మభ్యపెడుతున్నారు. కూటమి ప్రభుత్వంపై అసంతృప్తితో, ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజలు నిరసన తెలియజేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం ప్రజలతో కలిసి నిర్వహించిన నిరసన కార్యక్రమమే వెన్నుపోటు దినం. ప్రభుత్వం, అధికారులు ప్రజల సంక్షేమం కోసం పనిచెయ్యాలి. అధికారులు పరిధి దాటి ప్రజలపై నియంతలా ప్రవర్తిస్తున్నారు, ఇది ఎంతవరకు సమంజసం కాదన్నారు. శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తుంటే అడుగడుగునా ఆటంకాలు సృష్టించారు. నాయకులు, ప్రజల సమస్యల గురించి మాట్లాడకూడదు అనే విధంగా వీరి వ్యవహారం ఉంది. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజలు అంతే ఉత్సాహంతో, నిరసన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ప్రజల కోసం పోరాడే వారికి ప్రజలు అండగా నిలుస్తారన్నమాట నిన్న వేలాది మందితో జరిగిన నిరసన కార్యక్రమం ఒక ఉదాహరణ. అధికారులు మీడియాను కూడా అడ్డుకున్న పరిస్థితిని చూశాం. కూటమి ప్రభుత్వంలో పత్రికలకు కూడా స్వేచ్ఛగా వ్యవహరించే పరిస్థితులు లేవా అని ప్రశ్నించారు. తమ నిరసనను తెలియజేయడానికి వచ్చిన ప్రజలపై, అధికారులు విరుచుకుపడటం అధికార దుర్వినియోగానికి అద్దం పడుతుంది. ఇటువంటి చర్యలకు దేవుడు రేపటి రోజున ప్రతిదానికి సమాధానం ఇస్తాడు. నాన్న ని జైల్లో పెట్టినా, కార్యకర్తలు, నాయకులను ఇబ్బందులకు గురిచేసినా, కేసులు పెడతామని భయపెట్టినా, వాటన్నింటిని దాటి నిరసన కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయడం సంతోషాన్ని కలిగించింది. అరెస్టులతో కేసులతో నాన్నపై సర్వేపల్లి ప్రజలకు ఉన్న అభిమానాన్ని ఆపలేరు. కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కార్యక్రమం చేపట్టలేదని అవహేళనతో అడ్డంకులు సృష్టించినా వారందరికీ ఈ కార్యక్రమం విజయవంతం కావడం చెంపపెట్టు, మేము కార్యక్రమం చేయగలమనే నమ్మకంతో కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీలు మిథున్ రెడ్డికి, గురుమూర్తికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు చేసిన ఈ నిరసన కార్యక్రమం ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు. ప్రభుత్వ పెద్దలు ఇకనైనా ఇటువంటి చర్యలకు స్వస్తి పలికి ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని కోరుతున్నాం. నిరసన కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, సర్వేపల్లి ప్రజలకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో కొటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, జూన్ 5, ప్రభాతవార్త** : నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 30వ డివిజన్ ఒల్లూరుమ్మ కాలనీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నెల్లూరు నగర కమిషనర్ వై.ఓ.నందన్‌తో కలసి మొక్కలు నాటిన తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రమంతట మొక్కలు నాటే కార్యక్రమాన్నికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కి యువ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్‌కి తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా పర్యావరణ పరిరక్షించే కార్యక్రమంలో పాల్గొని, మొక్కలు నాటి, వాటిని పరిరక్షిస్తూ పెంచే విధంగా సంకల్పంతో ముందుకు సాగాలి సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మన్నేపల్లి రఘు, కో క్లస్టర్ ఇంచార్జ్ పల్నాటి మస్తాన్ నాయుడు, 30వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు యానదయ్య, 31వ డివిజన్ డివిజన్ అధ్యక్షుడు కూకటి హరిబాబు యాదవ్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీ.ఎన్.ఎస్.ఎఫ్. అధ్యక్షుడు ఆషిక అలీ ఖాన్, టిడిపి నాయకులు మన్నెమాల శ్రీనివాసుల రెడ్డి, ఓబుల్ రాజు, జమీర్, విగ్నేశ్వర రావు, కాజా, తురక ఆనందరావు, తురక కృష్ణ, పార్థసారథి, విజయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కస్టడీలో మాజీ మంత్రి కాకాని



**నెల్లూరు రూరల్, జూన్ 5, ప్రభాతవార్త** : అక్రమ మైనింగ్ కేసు ఆరోపణలతో అరెస్టు అయిన మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన విషయం అందరికీ తెలిసిందే అయితే గురువారం కోర్టులో విచారణ జరిపిన నెల్లూరు అదనపు 5వ మెజిస్ట్రేట్ కోర్టులో కాకాని గోవర్ధన్ రెడ్డి బిల్ పిటిషన్ పై వాదనలు జరిగాయి. బెయిల్ పిటిషన్ వాయిదా వేస్తూ పోలీస్ కస్టడీలోకి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని అప్పగిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. 6వ తేదీ ఉదయం 10:30 నుండి 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కస్టడీలోకి తీసుకొని కాకాని తరపు న్యాయవాదుల సమక్షంలో విచారణ జరపాలని జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసు విచారించేందుకు ప్రభుత్వం తరపు గుంటూరు జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ రాజేంద్రప్రసాద్ కోర్టులో వాదనలు వినిపించారు. తొమ్మిదో తేదీ వాయిదా నేపథ్యంలో ఈ కేసు ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.

## విజిలెన్స్ అధికారుల తనిఖీలు: రేషన్ షాపు సీజ్



**తోటపల్లిగూడూరు, జూన్ 5, ప్రభాత వార్త** : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని రేషన్ షాపులు నిర్వహణ బాధ్యత స్టోర్ డీలర్లకు అప్పగించి సరుకులు డీలర్లు ఇంటి వద్ద నుంచే ప్రజలకు అందించాలని కార్యక్రమం చేపడితే రేషన్ షాపు డీలర్లు కొంత మంది దానిని దుర్వినియోగం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు సరుకులు ఇవ్వాలని, అలాగే ప్రతి రేషన్ షాపు వద్ద నోటీసు బోర్డు టైమింగ్స్‌తో సహా ఉండాలని ప్రభుత్వం సూచించింది. అయితే తోటపల్లిగూడూరు మండలంలోని కొంత మంది రేషన్ షాపు డీలర్లు ఈ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పంచాయతీ బీట్ -2 లో ఉన్న 14వ నెంబర్ రేషన్ షాపులో తనిఖీలు నిర్వహించి అవకతవకలు జరిగాయని అధికారులు గుర్తించి రేషన్ షాపు సీజ్ చేయడం జరిగిందని రేషన్ సరుకులు డీలర్ల ఇంటి వద్దనే ఇవ్వడం మంచి పరిణామం అయితే కొంత మంది డీలర్లు ప్రభుత్వం పెట్టిన నిబంధనలు పాటించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. కొత్తగా ప్రభుత్వం రేషన్ షాపులలో పాత పద్దతిని ప్రవేశపెట్టి ప్రజలకు మంచి చేసిందని, అయితే అధికారులు రేషన్ షాపులపై ప్రత్యేక నిఘ ఉంచాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ రోజు జరిగిన దాడులలో విజిలెన్స్ సీఐ శ్రీహరిరావు, ఏవోబీ వెంకటరెడ్డి, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తోటపల్లిగూడూరు మండల డిప్యూటీ తహశీల్దార్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## మథసూధన్ కుటుంబాన్ని 50 లక్షల ఆర్థిక సహాయం అందచేత



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 5, ప్రభాతవార్త** : పెహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన కావలికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు సోమిశెట్టి మధుసూదన్ కుటుంబానికి జనసేన అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ప్రకటించిన 50 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని డి డి రూపంలో అందజేయనున్న జనసేన నాయకులు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ , ఏపి టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ పహల్గాం ఉగ్రవాద దాడిలో మరణించిన జనసేన క్రియాశీలక సభ్యుడు సోమిసెట్టి మథసూధన్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మద్దతుగా తన సొంత నిధులతో రూ. 50 లక్షల విరాళాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించిన మాట అందరికీ విదితమే. ఆ మాట ప్రకారం రేపు అనగా జూన్ 6 వ తేది, శుక్రవారం సాయంత్రం 4.30 గం.లకు వారి కుటుంబ సభ్యులకు జనసేన నాయకులు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఏపి టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్, రూ.50 లక్షల డిడిని మథసూధన్ కుటుంబ సభ్యులకు అందజేయనున్నారు.

## నేడు ఏ సీ సుబ్బారెడ్డి స్టేడియంలో మెగా యోగా కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 5, ప్రభాతవార్త** : యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 6వ తేదీ ఉదయం 7 గంటలకు నగరంలోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో మెగా నేపథ్య( థీమ్ యోగా) యోగాసనాలపై ప్రత్యేక యోగా కార్యక్రమం జరుగుతుందని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కార్తీక్ తెలిపారు. ప్రతి జిల్లాలో ఒక థిమేటిక్ యోగా కార్యక్రమం జరుగు తుందని, 6 తేదీన మన జిల్లాలో వేలాది మంది ఆసక్తి కలిగిన వారితో యోగా జరుగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యోగా ఔత్సాహికులు,జిల్లా అధికారులు,సిబ్బంది పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఉదయం 7 గంటలకు ప్రారంభ మయ్యే యోగాకు అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ కార్తీక్ తెలిపారు.

## చేజర్ల పెద్ద చెరువు ఆధునీకరణ పనులు ప్రారంభం



**చేజర్ల జూన్ 5 ప్రభాతవార్త** : చేజర్లలలోని పెద్ద చెరువు ఆదునీకరణ పనులను గురువారం చేజర్ల తెలుగుదేశం పార్టీనాయకులు ప్రారంభించారు. రాష్ట్రా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పెద్ద చెరువుకు 1.20 కోట్ల నిధులు మంజూరు చేయడంతో అభివృద్ధిలో భాగంగా పనులు చేపట్టనున్నారు. చెరువు కట్ట ఆధునీకరణతో పాలు అలుగుల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, వాకింగ్ ట్రాక్ అభివృద్ధి, పంట కాలువల నిర్మాణం పనులు చేపట్టనున్నారు. ఈ చెరువును అభివృద్ధి చేస్తే చేజర్ల గ్రామ ప్రజలకు అన్ని విధాలా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలుగుదేశం పార్టీనాయకులు తెలిపారు.ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ షేక్.సిరాజ్జుద్దీన్, సోమశిల దక్షిణ కాలువ చైర్మన్ రావి పెంచలరెడ్డి, చేజర్ల చెరవు చైర్మన్ అరవ గోపిరెడ్డి , తెలుగుదేశం పార్టీ నాయకులు రావి పెంచలరెడ్డి,రావి లక్ష్మీనరసారెడ్డి, తదితర టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఉద్యమంలా మొక్కలు పెంపకం

### – సర్వేపల్లిలో 1.25 లక్షల మొక్కలు నాటేందుకు సన్నాహాలు – ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



**వెంకటాచలం, జూన్ 5, ప్రభాతవార్త** : ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా చేపట్టాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. వెంకటాచలం మండల పరిషత్ కార్యాలయం, సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ అందరికి ప్రపంచ పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. స్వచ్ఛ హరితాంధ్ర కోసం అడుగేద్దాం.. ప్లాస్టిక్ పెనుభూతాన్ని తరిమేద్దాం.. ప్రతి ఒక్కరం మొక్కలు నాటుతామని నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది ఒక్కో మండలంలో 25 వేలు చొప్పున సర్వేపల్లిలో 1.25 లక్షల మొక్కలు నాటబోతున్నట్లు చెప్పారు. సచివాలయ ఉద్యోగులు, అన్ని శాఖల ఉద్యోగులు నాలుగు మొక్కల చొప్పున దత్తత తీసుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్‌ఛార్జీలు, ప్రజా ప్రతినిధులు కూడా ఆ బాధ్యత చేపట్టాల్సిందేనని అన్నారు. ఉష్ణోగ్రతలు క్రమేపి పెరిగిపోతున్న క్రమంలో భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు పెంపకాన్ని ఓ ఉద్యమంలా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## పతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి



**కలువాయి జూన్ 5 ప్రభాతవార్త** : ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్క లు నాటి పర్యావరణాన్ని పరిరక్షి ంచేం దుకు మక్కువ చూపాలని సోమశిల ప్రాజక్టు చైర్మన్ ఏటూరు కేశం చౌదరి తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం ప్రపంచ పర్యా వరణం దినోత్సవం సందర్భంగా స్దానిక సచివాలయం నందు ప్రజాప్రతినిధులు అటవీ శాకా అధికారులు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ప్రస్తుత జీవన శైలీలో మానవ మనుగడ కొనసాగాలంటే పర్యావరణం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి మొక్కలు నాటే కార్యక్రమానికి ముందడుగు వేయాలని అదే విధంగా ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చి దిద్దేందుకు అందరు ముందుకు రావాలని ఏలూరు కేశం చౌదరితోపాటు డిప్యూటి రేంజి ఆపీసర్ ఎస్‌కె ఖాజా రసూల్ తెలిపారు.ఈకార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అద్యక్షులు జి. వెంకటేశ్వర్లు నాయుడు, పెంచల కోన ట్రస్టు బోర్డు మాజీ సభ్యులు,చల్లా రఘురామిరెడ్డి, జనసేన మండలాద్యక్షులు పెరంకొండ మనోహర్, నాయకులు, చల్లా విజయ్‌బాస్కర్‌రెడ్డి,నూటేటి నరసింహులు, కలువాయి బీట్ ఆఫీసర్ జనార్దన్, చీపినాపి బీట్ పారెస్టు బీట్ ఆపీసర్ ఎస్‌కె రాహుల్,రాజుపాళెం పారెస్టు బీటు ఆపీసర్ పి నాగులు, పాల్గోన్నారు.

# వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్.. ప్రసన్న



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త** : మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తప్పుడు మాటలపై కోవూరు టీడీపీ నేతల ధ్వజం వేమిరెడ్డి దంపతులను విమర్శించే స్థాయి నీకు లేదు గ్రావెల్, మద్యం, ఇసుక కుంభకోణాలు చేసిన నువ్వా మాట్లాడేది బ్రోకర్లంతా నీ చుట్టూనే ఉన్నారు, మా దగ్గర పని చేసే నాయకులున్నారువేమిరెడ్డి దంపతుల సమక్షంలో కోవూరు అభివృద్ధి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎంతో మేలు చేసింది హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోంది మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తప్పుడు మాటలపై కోవూరు నియోజకవర్గ టీడీపీ నేతలు ధ్వజమెత్తారు. వేమిరెడ్డి దంపతులపై తప్పుడు ఆరోపణలు చేసిన ప్రసన్నకుమార్‌పై తమదైన శైలిలో విమర్శలు గుప్పించారు. బ్రోకర్లంతా ఆయన చుట్టూనే ఉన్నారని, పనిచేసే నాయకులు, కార్యకర్తలు వేమిరెడ్డి దంపతుల నడుస్తున్నారని వివరించారు. గురువారం ఈ మేరకు కోవూరులోని కల్యాణ మండపంలో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కోవూరు మండలపార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, కొడవలూరు మండలపార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, బుచ్చి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్, ఎస్సీ సెల్ నాయకుడు దారా విజయ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు పిఎల్ రావు, చెంచు కిషోర్, ఇంతా మల్లారెడ్డి, ఇందుకూరుపేట సీనియర్ నాయకులు వీరేంద్ర, జనసేన నాయకులు అశోక్ కుమార్ వంటివారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డికి మతిభ్రమించి మాట్లాడారని విమర్శించారు. 2019లో ఎన్నికలు చేయడానికి కూడా డబ్బు లేక అప్పుల పాలైన నీకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహాయ సహకారాలు చేసిన విషయాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు. అలాంటిది వేమిరెడ్డి దంపతులను విమర్శించడం సిగ్గుచేటన్నారు. అప్పుల పాలైన ప్రసన్నకుమార్ రెడ్డి ప్రస్తుతం 50 కోట్లతో భవనం నిర్మిస్తున్నాడని, ఎన్ని అక్రమాలు చేస్తే ఇంత భవనం నిర్మిస్తున్నాడో సమాధానం చెప్పాలన్నారు. ప్రసన్న భాష, యాస పద్ధతి మార్చుకోవాలని హితబోధ చేశారు. ప్రజలకు సేవ చేయడానికి వేమిరెడ్డి దంపతులు రాజకీయాల్లోకి వచ్చారని, ప్రజలకు సేవ చేస్తూనే ముందుకు సాగుతున్నారన్నారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తమకు క్రమశిక్షణ నేర్పారని, అందుకే తాము సైలెంట్‌గా ఉంటున్నామన్నారు. ప్రసన్న లాంటి బ్రోకర్ రాజకీయాలు తమకు చేతకావని చెప్పారు. పార్టీ ఇంచార్జిలు గ్రామాల అభివృద్ధి కోసం కష్టపడుతున్న సంగతి గమనించాలని, కూటమి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు నచ్చే వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని, నాయకులను కాపాడుకోలేని దుస్థితిలో వైసీపీ ఉందని ఘాటుగా విమర్శించారు. గతంలో చైర్మన్ పదవులను అమ్ముకున్న చరిత్ర ప్రసన్నకుమార్ రెడ్డిదని ధ్వజమెత్తారు. ఈవీఎంలు అంటున్న ప్రసన్నకుమార్.. 2009, 2012, 2019 లో ఎలా గెలిచారో సమాధానం చెప్పాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని చెప్పారు. వేమిరెడ్డి దంపతులను విమర్శిస్తే.. తాము కూడా సరైన రీతిలో ఎదురుదాడికి దిగుతామన్నారు. 2019లో ఇచ్చిన ఎన్నికల హామీలను ఎగ్గొట్టిన చరిత్ర జగన్మోహన్ రెడ్డికే ఉందని, అందుకే 2024లో ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. వెన్నుపోటు పొడిచిన వాళ్లే వెన్నుపోటు దినం నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. వేమిరెడ్డి దంపతుల మీద అవాకులు, చెవాకులు పేలితే సరైన జవాబు ఇస్తామన్నారు. కోవూరులో పాత, కొత్త నాయకులు కలిసి పనిచేస్తున్నారని, వారందరికీ వేమిరెడ్డి దంపతులు అండగా ఉన్నారన్నారు.

వైసీపీకి ప్రజలు రెడ్ లైట్ వేశారు కాబట్టే ఇంట్లో కూర్చున్నారని ఎద్దేవా చేశారు. నమ్మి ప్రోత్సహించిన చంద్రబాబు నాయుడు గారికి వెన్నుపోటు పొడిచిన చరిత్ర ప్రసన్నకుమార్‌రెడ్డిదేనని గుర్తు చేశారు.వైసిపి అంటే బందిపోటు పార్టీ అని, గత ఐదేళ్ల బందిపోట్ల పాలన చేసిన పార్టీకి రాష్ట్రంలో ఉండే అర్హత లేదన్నారు. కూటమి ప్రభుత్వం పింఛన్లను 3000 నుంచి 4 వేలకు, 6000 కు పెంచి అందిస్తోందని చెప్పారు. 2024 ఎన్నికలకు ముందే మూడు ఎమ్మెల్సీ స్థానాలను గెలుచుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కూటమి పాలనలో ఒక్క వ్యక్తికి కూడా పింఛను తొలగించిన చరిత్ర లేదన్నారు.

వేమిరెడ్డి దంపతులు.. దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ దగ్గర నుంచి విపిఆర్ వాటర్ ప్లాంట్లు, రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తూ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటున్నారన్నారు. సొంత చెల్లికి, తల్లికి, నాయకులకు వెన్నుపోటు పొడిచిన చరిత్ర మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఉందని చెప్పారు. గ్రామాల్లో ప్రసన్నకుమార్ రెడ్డి అక్రమ కలెక్షన్లు తట్టుకోలేక వైసీపీ కార్యకర్తలు పార్టీ మారుతున్నారని చెప్పారు. పెన్నా కరకట్ట మొత్తాన్ని దోచుకుతిన్న ప్రసన్న కుమార్ రెడ్డి నీచపు బతుకు నెల్లూరు జిల్లాలో ఎవరిని అడిగినా చెబుతారని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి కాలి గోటికి కూడా సరిపోని ప్రసన్న కుమార్ రెడ్డి.. ఆయన్ను విమర్శించడం సరికాదని చెప్పారు. మరోకసారి వేమిరెడ్డి దంపతులను గాని, కూటమి ప్రభుత్వాన్ని గాని విమర్శిస్తే.. తాము కూడా ప్రసన్న చిట్టా విప్పుతామని హెచ్చరికలు చేశారు. కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, టీడీపీ నాయకులు బెజవాడ వంశీరెడ్డి, బుచ్చి టౌన్ పార్టీ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, ఇందుకూరుపేట మండలపార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్‌రెడ్డి, విడవలూరు మండలాధ్యక్షులు ఏటూరి శ్రీహరిరెడ్డి, మాజీ మండలాధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డిఓ ఆధ్వర్యంలో ఏఎస్‌పేటలో ప్రత్యేక గ్రీవెన్స్‌డే



**అనుమసముద్రంపేట, జూన్ 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఏఎస్‌పేట తహసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనలతో ప్రత్యేక గ్రీవెన్స్‌డేను గురువారం ఆత్మకూరు ఆర్‌డిఓ బి.పావని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రత్యేక గ్రీవెన్స్‌డేకి మండల ప్రజల నుండి 24అర్జీలు అదాయని అందులో 18 భూసమస్యలు కాగా ఇతర సమస్యలపై 6 అర్జీలు వచ్చాయని ఇన్‌చార్జ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు విలేకర్లకు తెలిపారు. వచ్చిన ఆర్జీలను పరిశీలించి త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని ఆర్‌డిఓ తహసిల్దార్‌కు సూచించారు. అనంతరం ఆర్‌డిఓ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రత్యేకంగా తెలుసుకోవడానికి ప్రభుత్వం ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించిందని ఇలాంటి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు అధికారులకు తెలిపి పరిష్కరించుకోవడానికి ఇదొక అవకాశమన్నారు. వచ్చిన అర్జీలు ఇతర సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వచ్చిన అర్జీల్లో భూసమస్యలతోపాటు హసనాపురంలో ఆర్‌అండ్‌బి రోడ్డు కబ్జా, ఇళ్ళ సమస్యలు, ముఖ్యంగా ఏఎస్‌పేట టౌన్‌లో పారిశుధ్యం తదితర సమస్యలున్నట్లు ఆమె తెలిపారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖలకు అందజేసి పరిష్కారానికి ఆదేశించినున్నట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు, టిడిపి మండల కన్వీనర్ అబ్బూరి రమేష్‌నాయుడు, రెవెన్యూ సిబ్బంది , టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు , మండల ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం పాటు పడదాం



**బిట్రగుంట జూన్ 5 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీ లోని అంగన్వాడీ రెండవ కేంద్రం లో గురువారం పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ కోటేశ్వరి పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, దాని వల్ల కలిగే అనర్ధాలు గురించి వివరిం చారు అనంతరం ప్లాస్టిక్ వాడకంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళ సంరక్షణ కార్యదర్శి స్వాతి, అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## ప్రకృతిని ప్రేమిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దా...పులిగుంట



**జలదంకి, జూన్5, ప్రభాతవార్త:** ప్రకృతి సోయగాలు మనకు ఎంతో హాయిని గొలుపుతాయి. మదినిండా ప్రశాంతతతోపాటు ఎన్నో మధురానుబూతులను మిగుల్చుతాయి. ప్రకృతిని కాపాడి పర్యావరణాన్ని రక్షించ డం మనందరి గురుతర భాధ్యత భవిషత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు కంకణం కడదామని మండల తెలుగుదేశంపార్టి కన్వీనర్ పులిగుంట మధుమోహన్‌రెడ్డి పిలుపుని చ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జలదంకి మండలంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్బంగ స్థానిక చెత్తనుంచి సంపద తయారి కేంద్ర పరిసరాలతో పలురకాల మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. మండల ఇఓపిఆర్‌అండ్‌ఆర్‌డి ఎస్ మహేశ్వరితో కలసి మధుమోహన్‌రెడ్డి, టిడిపి నేతలు పాల్గొన్నారు. పరిసరాలతో కలియ తిరిగారు. యడ్‌ను పరిశీలించారు. సంపద తయారి విదానాన్ని పరిశీలించారు. ఈసందర్బంగ మధుహోహన్‌రెడ్డి మాట్లాడుతు పర్యావరణాన్ని కాపాడాల్సిన భాధ్యత మనందరిదని ఉద్ఘాటించారు. మండలంలో లక్షాలకనుగుణంగ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అన్నారు. పర్యావరణ కాలుష్యంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. అలాగే మండలంలోని పలు ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాలలో ఆధ్వర్యంలో మొక్కలను విరివిగ నాటారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు మాదిరెడ్డి సుబ్బారెడ్డి, ఏగూరి రఘు, పూనూరు రామకృ ష్ణారెడ్డి, మారుబోయిన నారాయణ, కుంకువెంకటేశ్వర్లు, గోను రాములు, సచివాలయ సిబ్బంది మహేష్, మనోజ్, పంచాయతి కార్యదర్శి దేవవరప్రసాద్, గ్రీన్ అంబాసిడర్‌లు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం



**తోటపల్లిగూడూరు, జూన్ 5, ప్రభాతవార్త :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం తోటపల్లిగూడూరు మండలంలోని నరుకూరు పంచాయతీ పరిధిలో స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి చెట్లు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చెట్లు నాటడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. చెట్లు నాటడం వల్ల కాలుష్య నివారణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నరుకూరు సర్పంచ్ తెలిపారు. అనంతరం స్థానిక ఎంపీటీసీ రఘుబాబు మాట్లాడుతూ భావితరాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరూ చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలని పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్నట్టు ప్రతి ఒక్కరూ చెట్లు నాటే కార్యక్రమం ఒక ఉద్యమం లాగా చేపట్టి గ్రామాలలో చెట్లు నాటే కాలుష్యాన్ని నివారించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన ప్రజలకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో నరుకూరు సచివాలయ సిబ్బంది కార్యదర్శి ప్రవళిక, స్థానిక నాయకులు పాకం వెంకయ్య, అరికాటి వెంకటేశ్వర్లు, సూరిబాబు, సమంత్‌రెడ్డి, ఆకుల అజయ్ కుమార్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**వింజమూరు, జూన్ 5, ప్రభాతవార్త :** ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా వింజమూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో వనం- మనం మహోత్సవ కార్యక్రమం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో వింజమూరు మండల నాయకత్వం ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలను రోడ్డుకు ఇరువైపులా నాటారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, ప్రజలలో అవగాహన పెంచాలని, కూటమి ప్రభుత్వ పిలుపుతో ప్రతి ఒక్కరు కూడా తమ బాధ్యతగా భావించి మొక్కలను నాటాలని, ప్లాస్టిక్ భూతాన్ని తరిమివేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం వాతావరణ సమతుల్యం లోపించడంతో భూగోళం వేడెక్కుతుందని, నేను తగ్గించేందుకు ప్రకృతిని కాపాడుకోవాలన్నారు. ప్రకృతి సహకరించని యెడల జీవరాశికి ముప్పు ఏర్పడుతుందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను పెంచి పోషించాలన్నారు. అందులో భాగంగానే అమ్మ పేరున ఒక మొక్క అనే నినాదంతో ఉపాధి శ్రామికులచే ఒక్కొక్కరు ఒక మొక్కను నాటారు. వాటిని వైద్యశాల సిబ్బంది లేదా ఇతర స్వచ్ఛంద సంస్థలైన చక్కగా కాపాడినట్లయితే ప్రకృతి ఎంతో సహాయకారిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులురెడ్డి, సీహెచ్‌సీ డీడీఓ కార్తీక్, టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లావెంకటేశ్వర్లు యాదవ్, సర్పంచ్ నల్లగొండ సృజన, టీడీపీ సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, హాస్పిటల్ కమిటీ సభ్యులు మంచాల శ్రీనివాసులు నాయుడు, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, టీడీపీ నాయకులు మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, టీడీపీ సీనియర్ నాయకులు దాట్ల కృష్ణారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మహబూబ్‌భాషా, మండల జనసేన అధ్యక్షుడు బండారు సత్యనారాయణ, గవ్వల వెంకీ, గూడూరు రామచంద్రయ్య, దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర్లు, గురజాల వాసు నాయుడు, చెరుకూరు వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీను, జనాపురం కృష్ణ తదితరులు ఉన్నారు.

## సాయి మందిరంలో విశేష పూజలు



**విడవలూరు, జూన్ 5, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వెలసియున్న శ్రీ దత్త సాయి మందిరంలో గురువారం కోడూరు మురళీకృష్ణారెడ్డి, ఇంద్రజ, చరణ్ తేజ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం, అర్చన, హోమం అర్చకులు మధుస్వామిచే చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు. అంతకుముందు పల్లకి సేవ భక్తులు వైభవంగా చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
## టిడిపి మండలాధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్



**ముత్తుకూరు, జూన్ 5, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షించేందుకు పరిసరాలలో చెట్లు పెంపకం చేపట్టాలని టిడిపి మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ అన్నారు. గురువారం ముత్తుకూరు మండల కేంద్రంలోని సచివాలయంలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటిలో చెట్లు నాటుకోవాలని ఆయన సూచించారు చెట్లు నాటుకోవడం వల్ల పర్యావరణంతో పాటు మనకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సుంకర శ్రీనివాసులు, మత్స్యకార విభాగ నాయకులు అక్కయ్య గారు ఏడుకొండలు, పట్టణ అధ్యక్షులు బొలికర్ల శ్రీనివాసులు, గోపాల్, ఈఓఆర్‌డి హేమంత్, ఎన్‌ఆర్‌జిఐఎస్ మధు, ఎంపీడీవో నాగమణి, ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సునీల్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విగ్రహ ప్రతిష్ఠాపన ప్రారంభం



**వింజమూరు, జూన్ 5, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీలోని జీబీకేఆర్ ఎస్టీ కాలనీ వాసుల్లో ఆధ్యాత్మిక భావన వెలసిల్లుతుంది. కాలనీలో నూతనంగా శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణం పూర్తి చేసుకుని నేడు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి సిద్దమైంది. కాలనీ వాసుల్లో తమ జీవన ప్రయాణంలో ఆధ్యాత్మిక చింతన పెరిగే విధంగా వారి మానసిక పరివర్తన కలిగేలా ఆలయ నిర్మాణం జరుగుతుంది. నిద్ర లేచింది మొదలు నిద్రపోయేంత వరకు కష్టపడి పని చేసే కష్టజీవులు ఉన్న కాలనీ ఒకింతసేపు ఆధ్యాత్మికతతో సేదతీరేందుకు ఆలయ నిర్మాణం జరిగింది. ఆ దేవుని ఎదుట ఒకంతసేపు సేద తీరినట్లయిత మానసిక ప్రశాంతత ఏర్పడి జీవితంలోని ఒడిదుడుకులను తట్టుకునేందుకు శక్తిని పొందే అవకాశం ఉంటుంది. భగవంతుని సేవా భాగ్యంతో జీవితంలోని కష్టాలు దూరమై సుఖవంతమైన జీవనాన్ని గడిపే విధంగా కాలనీ వాసులుకు ఆ భగవంతుని ఆశీస్సులు అందజేయాలనే ఉద్దేశంతో ఈ ఆలయ నిర్మాణం చేపట్టారు. గడచిన ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆలయ నిర్మాణం చేపట్టారు. దీనికి మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మాణం జరిగే విధంగా ఎంతో కృషి చేశారు. ఆయన కృషి వల్ల ఈ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం శుక్రవారం ప్రారంభం కానుంది. మూడు రోజులుగా జరిగే ఈ కార్యక్రమంలో అభిషేకములు పూజలు ఆవాసములు హోమములు అన్నియు జరిపించి మూడవ రోజు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరగనుంది. దీంతో కాలనీ వాసులుకు మహాభాగ్యం కలుగనుంది. సేవాకార్యక్రమాలలో భాగంగా చైర్మన్ జూపల్లి రాజారావు, ఆలయ నిర్మాణం చేపట్టడం ఆయన పూర్వజన్మ సుకృతమని కాలనీ వాసులు ఆయన కృతజ్ఞతా భావనలు తెలియజేస్తున్నారు.

## నేడే మెగా కంటి పొరచికిత్స శిబిరం

**వింజమూరు, జూన్ 5, ప్రభాతవార్త :** వింజమూరులో ఉన్న వైఆర్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నేడు 6వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఉచిత కంటి పొర చికిత్స శిబిరం నిర్వహింపబడుతుందని నిర్వాహకులు వై.రఘురామిరెడ్డి ఎం.తిరుపాల్‌రెడ్డి, పి.వెంగయ్యలు తెలిపారు. షేగు వెంకటేశ్వర్లు ధనలక్ష్మీ దంపతుల జ్ఞాపకార్థం షేగు సుబ్బారావు నిర్మలాదేవిలు శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై వారిచే సంయుక్తంగా నిర్వహించే ఉచిత కంటి పొర చికిత్స శిబిరానికి వింజమూరు పరిసర గ్రామాల ప్రజలు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు. కంటి శుక్లం ఉన్న వారికి మాత్రమే కంటి పొర ఆపరేషన్ చేయబడుతుందని వారు తెలిపారు. ఈనెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు కంటి ఆపరేషన్లు నిర్వహించబడతాయని తెలిపారు. ఆపరేషన్‌కు వచ్చిన వారికి లెన్స్, కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తారని ఇతర వ్యాధులు ఉన్న వారు గతంలో వాడే మందులను తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఆపరేషన్ జరిగిన రెండు గంటల లోపుగా ఇంటికి వెళ్లవచ్చు అని తెలిపారు. ఆపరేషన్లకు వచ్చే వారు ఫోన్ నెంబరు ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకుని రావాలని తెలిపారు. షేగు సతీష్‌కుమార్, నాగ శశికళ, ఆదిత్య, విక్రంల ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడుతుందని వారు తెలిపారు.

## పంచాయతీ సాధారణ సమావేశం



**వింజమూరు, జూన్ 5, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ సాధారణ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి సర్పంచ్ ఎన్.సుజనా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఈవోపీఆర్డీ, ఇన్‌ఛార్జీ ఈవో గోపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశ అజెండా అంశాలను సభ్యులకు చదివి వినిపించారు. అలాగే గ్రామ అభివృద్ధికి అవసరమైన సలహాలు, సూచనలు సభ్యులు స్వీకరించారు. అలాగే పంచాయతీ అభివృద్ధిలో పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన జమ ఖర్చుల వివరాలను సభ్యులకు తెలియజేశారు. ప్రభుత్వం నుండి వచ్చే నిధులు వినియోగించడంలో పనుల యొక్క ప్రాతిపదికన చేపడతామని తెలిపారు. ఇంటి పన్నులు నీటి పన్నులు సకాలంలో చెల్లించేలా చూడాలన్నారు. అలాగే డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం కోసం దాంతో పాటు విద్యుత్ స్తంభాలు వీధి దీపాలు ఎక్కడెక్కడ ఉన్నాయో లేవో ఎక్కడ అవసరమవుతున్నాయోనని సమీక్షించారు. స్తంభాలు ఉపయోగకరంగా లేనియెడల గుర్తించి నూతన స్తంభాల ఏర్పాటుకు పంచాయతీ కృషి చేస్తుందన్నారు. అలాగే పంచాయతీకి అవసరమైన స్తంభాలను అందజేయాలని ట్రాన్స్‌కో అధికారులకు లేఖ రాసినట్లు వారు తెలిపారు. పంచాయతీ అభివృద్ధి చెందాలంటే పంచాయతీకి చెందాల్సిన పనులు అన్నింటిని సకాలంలో చెల్లించినట్లయితే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి వీలు ఉంటుందని తెలిపారు. కాబట్టి సభ్యులు పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ, ఇన్‌ఛార్జీ ఈవో గోపి శ్రీనివాసులు, పంచాయతీ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు సభ్యులు ఉన్నారు.

## గీతాంజలిలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామం లోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల లో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కళా శాల ప్రిన్సిపాల్ సందీప్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వేగవం తమైన పారిశ్రామికరణ, విస్తరిస్తున్న పట్టణాలు, నగరాలు పర్యావరణానికి హానికరంగా మారాయన్నారు. స్వచ్ఛమైన గాలి, పరిశుద్ధమైన జలం పర్యావరణ పరిరక్షణ అత్యంత అవసరమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ, విద్యార్థులు ఉన్నారు.

## చేపట్టే పనులు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 15 లక్షల వ్యయంతో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ అకాడమి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పచ్చిపాల మల్లికార్జునరెడ్డిలు పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రస్తుతం చేపట్టే పనులు మరింత వేగవంతం చేయాలని, పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌కు సూచించారు. చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. విద్యార్థినులకు అవసరమైన మేర ఈ నిర్మాణ పనులను వేగవంతంగా చేపడుతున్నట్లు ఈ సందర్భంగా వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌కేఆర్ గ్రూపు సభ్యులు శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

### చికెన్ వ్యర్థాలు తరలిస్తున్న మినీ వ్యాన్ పట్టివేత

**కొడవలూరు, జూన్ 5, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో చికెన్ వ్యర్థాలతో తరలిస్తున్న మినీ వ్యాన్‌ను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోవూరు నియోజకవర్గంలో ఎక్కడ కూడా చికెన్ వ్యర్థాలు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే కట్టుదిట్టం చేసిన విషయం తెలిసిందే అయినా కూడా కొంతమంది తరలిస్తున్నారు. స్థానిక ఎస్సై కోటిరెడ్డి వ్యర్థాలు తరలిస్తున్న వ్యాన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**డాక్యుమెంట్లు పోయినవి**
నేను 20.06.2020 తేదీన దస్తావేజు నెం. 2575/2020గా కొనుగోలు చేసిన ఆస్తికి లింకు డాక్యుమెంటు అయిన రిజిష్టరు విక్రయ పత్రము దస్తావేజు నెం.2601/2016 తేది 23.07.2016 ను నేను 02.06.2025 తేదీన కావలి టౌన్ పాతూరు నుండి ట్రంకు రోడ్డుకు జెరాక్సుకు పోవుచుండగా మార్గమధ్యలో పోయినది దొరికినవారు తెలియజేయగలరు.
DASURI HYNDAVI, Cell: 9246438280

## ఇళ్ల స్థలాలు లేని వారు వినతిలు అందజేస్తే పరిశీలన చేస్తాం



**కొడవలూరు, జూన్ 5, ప్రభాతవార్త :** మరలంలో నిరుపేదలు ఇండ్ల స్థలాలు లేనివారు వినతి పత్రాలు అందజేస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి పై అధికారుల ఆదేశాలతో చర్యలు తీసుకుంటామని స్థానిక తహసీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. మండల విఆర్వోలు ఆయా గ్రామాల్లో ఇండ్ల స్థలాలు లేని వారిని గుర్తించి పూర్తి నివేదిక తెలియపరచాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె తెలియజేశారు. ఇండ్ల స్థలాలు నిరుపేదల పంపిణీ విషయంలో ప్రభుత్వం, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## చెట్లు పెంచాలి పరిరక్షణ కాపాడాలి : ఎంపీడీవో సుబ్బారావు



**కొడవలూరు, జూన్ 5, ప్రభాతవార్త:** స్థానిక మండల కేంద్రంలో ఉన్న గిరిజన హాస్టల్ ఆవరణంలో జాతీయ చెట్లు పెంపు పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీడీవో సుబ్బారావు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు పెంపకం ఎంతో ఉపయోగమని తద్వారా అన్ని విధాలుగా చెట్టు ఉపయోగపడుతుందని తెలియజేశారు. అంతకుముందు పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గిరిజన హాస్టల్ ప్రిన్సిపాల్ దేవకుమార్, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కావలి విక్రమసింహపురి యూనివర్సిటీ కళాశాలలో
## వనమహోత్సవ కార్యక్రమం




**కావలిరూరల్, జూన్ 5 ప్రభాతవార్త :** కావలి విక్రమసిం హపురి యూనివర్సిటీ కళాశాల నందు గురువారం వనమహో త్సవ కార్యక్రమం ఎపి ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమి టెడ్ మరియు కావలి విక్రమసింహపురి యూనివర్సిటీ కళాశాల యన్‌యస్‌యస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణంలో సుమారు రెండువందల మొక్కలను నాటడం జరిగింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణంలో మొక్కలు నాటడంతోపాటు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శైలజ, యన్‌యస్‌యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ యం.సుశీల, పిడి మణికంఠ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎపి ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కావలి డివిజనల్ మేనేజర్ ఎస్.పిచ్చయ్య, ప్లాంటేషన్ మేనేజర్స్ కె.నీరజ, ఎస్.జానకి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కూచిపూడి నాట్యాలయం విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమం




**కావలిరూరల్, జూన్ 5 ప్రభాతవార్త :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం కొణిదెల పవన్‌కళ్యాణ్, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డిల ఆదేశాల మేరకు రాష్ట్రమంతా మొక్కలు నాటాలని ఇచ్చిన పిలుపుమేరకు కావలికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయిని మొగిలిశెట్టి జమున తన నాట్యశిష్యబృందంతో కలిసి వివిధ రకాల పండ్ల, పూలమొక్కలను నాటడం జరిగింది. జయం కూచిపూడి నాట్యాలయ విద్యార్థులు పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తమదైన రీతిలో వివిధ రకాల పర్యావరణ దినోత్సవాలకు సంబంధించిన చిత్రలేఖనాలను ఎంతో అందంగా గీసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డాక్టర్ ఉమాచంద్, విశ్వోదయ బాలికోన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయిని, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఇంటి దగ్గరకే రేషన్



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** జిల్లా జాయింట్ కలెక్టర్ డీఎస్‌వో ఆదేశాల మేరకు ప్రతి నెల 1వ తేది నుంచి 5వ తేదిలోపు రేషన్ షాపు డీలర్లు, వృద్ధులు, వికలాంగులు, దివ్యాంగుల ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారని, వారి ఆదేశాలతో కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబా పర్యవేక్షణలో గురువారం కోవూరులోని వృద్ధుల ఇంటికి వెళ్లి రేషన్ అందజేయడం జరిగిందని జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం కోవూరులోని చౌక డిపోల పరిధిలో ఉన్న వృద్ధులు, వికలాం గుల ఇళ్ల వద్దకు వెళ్లి సరుకులు అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం డీలర్లపై నమ్మకం ఉంచి బాధ్యతను సక్రమంగా చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## మొక్కల సంరక్షణ బాధ్యత చేపట్టాలి



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కె. కుమార్ రాజా ఆధ్వర్యంలో గ్రంథాలయ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలన్నారు. చెట్లను నరికివేయడంతో వాతావరణంలో సమతుల్యత తగ్గి ఆశించిన మేర వర్షాలు పడలేకున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ ఈ మొక్కల పెంపకాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి, న్యాయవాది డి. రాంబాబు వార్డు సభ్యులు విజయమ్మ, రేషన్ డీలర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ కృష్ణారెడ్డి, శివకుమార్, తదితరులు ఉన్నారు.

## చేనేతల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో 75 లక్షల వ్యయంతో చేనేతల కొరకు క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నట్లు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిఅన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ కాలనీల్లో గురువారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కోవూరు మండలానికి సంబంధించి పాటూరు చీరలంటేనే జాతీ య స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు ఉండేవన్నారు. గత ప్రభుత్వం చేనేతల అభివృద్ధిపై ఆశించిన మేర దృష్టి సారించిన దాఖలాలు లేవు. ఫలితంగా చేనేతలు పూర్తిస్థాయిలో నష్టాల్లో కూరుకుపోయారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేనే తలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి క్లస్టర్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. ఇక రానున్న రోజుల్లో చేనేతలకు మహర్థశ రానుందన్నారు. ఈ సందర్భంగా ఆమె అల్లు పడుతున్న చేనేత కార్మికులతో చీరలు, వాటికి సంబంధించిన తదితర అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీపీ టి.పార్వతి, తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, ట్రాన్స్‌కో ఈఈ రమేష్ చౌదరి, డీఈ మధుసూదన్‌రెడ్డి, వివిధ శాఖల ఏఈలు చైతన్య, ముని రాజాపీఎం సుబ్బరాజు,టీడీపీ సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కోవూరు నీటి సంఘం అధ్యక్షుడు అత్తిపల్లి శివారెడ్డి, సీనియర్ పార్టీ నేతలు నల్లపరెడ్డి సురేష్‌రెడ్డి, , నేతలు మాజీ ఎంపీపీ వై. వెంకటరమణమ్మ, పి. మధుసూదన్‌రావు, జి. అశోక్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు కె. సుధాకర్‌రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, తిరుమూరు అశోక్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు సునీల్‌రెడ్డి, గాదిరాజు సుధా కర్, సాయిరెడ్డి, బాల రవి, ఎం. సుదాకర్, ఎన్. వెంకట్,నాటమి నేతలు పోలిశెట్టి సుబ్బారావు, చక్రవర్తి, చప్పిడి శ్రీనివాసులురెడ్డి, అల్తాఫ్, కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## వెన్నుపోటు గురించి వీపీఆర్ దంపతులు చెప్పాల్సిన అవసరం లేదు

### వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ టీడీపీయే



**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త** : రాష్ట్రంలో అసలు వెన్నుపోటు గురించి చెప్పే స్థితిలో వీపీఆర్ దంపతులు లేరని, అసలు వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ టీడీపీయే అని మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరులోని వైసీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం ప్రజలకు చెప్పిన హామీలు నెరవేర్చని విషయమై బుధవారం వెన్నుపోటు కార్యక్రమం నిర్వహిస్తే అది విజయవంతం కావడంతో కోవూరు ఎమ్మెల్యేలో అలజడి బయలుదేరిందన్నారు. దీనిని జీర్ణించుకోలేక మాపై అసత్య ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. అదృష్టం కొద్దీ ఈవీఎంలతో గెలిచావు.. బాంబే రెడ్‌లైట్ ఏరియాలో వ్యభిచారులను కొన్నట్లుగా మా నాయకులను కొంటున్నావు.. రాజకీయాల్లో ఆవేశం పనికిరాదు ప్రశాంతమ్మ.. అసలు రాజకీయాల్లో ఓనమాలు తెలియని వ్యక్తివి నీవు.. నాలుగు మంచి పనులు చేసి పేరు తెచ్చుకో తల్లీ.. ఒకప్పుడు మనం మంచి మిత్రులం గత మరిచిపోవద్దు.. ముందు నువ్వు రాజకీయ శిక్షణ తీసుకో.. ఒక మంచి రాజకీయ నాయకుడి దగ్గర ట్యూషన్ చెప్పించుకుంటే మంచిదని హితవు చెప్పారు. నెల్లూరు నుంచి నలుగురు బ్రోకర్లను తీసుకువచ్చి నియోజకవర్గంలో ఇన్‌చార్జిలుగా పెట్టావు. దీనిపై మీ పార్టీ నాయకులు ఏ విధంగా రగిలిపోతున్నారో కాస్త దృష్టి పెట్టమ్మా.. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి మంచి గుర్తింపు ఇస్తే ఆయనను వెన్నుపోటు పొడిచి టీడీపీలోకి మారింది మీరు కాదా అని ప్రశ్నించారు. మీ చుట్టూ ఉన్న వారంతా మాజీ పార్టీ వారే అనే విషయాన్ని మంరిచిపోవద్దు ప్రశాంతమ్మా.. ప్రస్తుతం ఈ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఏ ఒక్కటీ కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు,మాట్లాడుతూ వీపీఆర్ దంపతులకు ఏ మాత్రమైనా చిత్తశుద్ధి ఉంటే చంద్రబాబు చెప్పిన అబద్ధాలను పట్టించుకోకుండా మీ సొంత నిధులతో అయినా కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్నారు. కోవూరు నియోజకవర్గానికి వచ్చే దామాషా ప్రకారం వందల కోట్ల రూపాయలు మీరు ఖర్చు చేస్తే మేము కూడా మీకు జై కొడతామన్నారు. జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం జరిగిన వెన్నుపోటు దినం విజయవంతం కావడంతో ఆ జన సమూహాన్ని చూసి టీడీపీ నాయకులకు , వీపీఆర్ దంపతులకు చలి జ్వరం వచ్చిందన్నారు. ఇప్పటికే రాష్ట్రాన్ని 1450 లక్షల కోట్లు అప్పుల ఊబిలోకి తోసి అప్పు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుది కాదా అని ప్రశ్నించారు. ఈ ఏడాది కాలంగా ఏనాడు కూడా మిమ్మల్ని తప్పుగా మాట్లాడలేదన్నారు. కానీ మీరే ఎందుకో లేనిపోని ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గతంలో చంద్రబాబు ఏ విధంగా అవమానించారో మీరు మరిచిపోయినా మేము మరిచిపోలేదన్నారు. ఈ కార్యక్రమంలో, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, జిల్లా వైసీపీ యాక్టివ్ కార్యదర్శి సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఆదినారాయణరెడ్డి, మల్లికార్జున్ విజయసేనారెడ్డి, లక్ష్మీకుమారి, జ్యోతి, కార్యాలయ ఇన్‌చార్జి కవరగిరి ప్రసాద్, నేతలు ఉన్నారు.

## ప్రసన్నకు మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పరామర్శ



**కోవూరు జూన్ 5 ప్రభాతవార్త** మాజీ మంత్రి వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్న కు మార్‌రెడ్డిని గురువారం సాయం త్రం మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పరామర్శించారు. ఇటీవల ప్రసన్నకుమార్ రెడ్డిచేతికి శస్త్ర చికిత్స చేయించుకోవడం విధితమే. ఈ నేపథ్యంలో అనిల్‌కుమార్ యా దవ్ ప్రసన్న కుమార్ రెడ్డిని పరామర్శించి పలు విషయాలను ఈ సం దర్భంగా ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అప్ కాఫ్ మాజీ చైర్మన్ కొండూరు అని ల్ బాబు సీనియర్ పార్టీ నాయకులు కె శంకర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులున్నారు

## ప్రమాదబాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ఆత్మకూరు, జూన్5, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధి. లోని ఏఎస్‌పేట క్రా స్ రోడ్డు వద్ద గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాద బాధితులను జిల్లా ప్రభు త్వ వైద్యశాలలో చికిత్స జరుగుతుం డడంతో ఆత్మ కూరు నియోజకవర్గ శాసన సభ్యులు మేక పాటి విక్ర మ్‌రెడ్డి పరామర్శించారు. ఆత్మకూరు పర్యటనలో భాగంగా గండ్లవీడు గ్రామానికి వెళ్ళి తిరిగి వస్తు రోడ్డు ప్రమాద సమాచారం తెలుసుకున్న విక్రమ్‌రెడ్డి వెంటనే జిల్లా వైద్యశాలకు వెళ్ళారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులతో మాట్లాడారు. ఆర్‌డిఓ పావని , జిల్లా వైద్యశాల సూపరెన్టెంట్ శేషారత్నం, వైద్యసిబ్బందితో రోడ్డు ప్రనమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించేలా చూడాలని సూచించారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందడం బాధాకరమని గాయపడిన బాధితులకు ఏమైనా అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారి అధికారులు ఇలా ప్రమాదాలు జరిగే ప్రాం తాలను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయా లని వారితో ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## 9 న జడ్పీ ఉద్యోగుల కౌన్సిలింగ్



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 5, ప్రభాత వార్త** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేస్తున్న పంచాయ తీ రాజ్ ఉద్యోగుల బదిలీల కౌన్సిలింగ్ జూన్ 9 సోమవారం నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయం లో జరుగునని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అయిన లక్కాకుల పెంచలయ్య, వి దేవ ప్రసన్నకుమార్ ఒక ప్రకటనలో తెలియజేసారు. అందువల్ల బదిలీలకు 5 సంవత్సరాల పైబడి, రిక్వెస్ట్ అప్లై చేసిన సిబ్బంది అందరూ క్యాడర్ వారీగా (పరిపాలన అధికారుల నుండి ఆఫీస్ సబార్డినేట్ వరకు) ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కౌన్సిలింగ్ జరుగును అందువల్ల పంచాయతీరాజ్ ఉద్యోగులందరూ కౌన్సిలింగ్ ప్రక్రియలో తప్పనిసరిగా హాజరు కావలసిందిగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అయిన లక్కాకుల పెంచలయ్య వి. దేవ ప్రసన్నకుమార్ ఒక ప్రకటనలో తెలియజేసారు.

## కన్నుల పండుగగా శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవస్వామి కళ్యాణం



**బుచ్చి జూన్ 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని నాగమాంబాపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో స్వామి అమ్మవార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు,కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. తొలుత పరిమళ పుష్పలాతో అందంగా అలంకరించిన ప్రత్యేక మండపంలో స్వామి అమ్మవార్లను కొలువు దీర్చారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాన్ని వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని తిలకించి తరించారు. కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా అశోక్ అజంతా దంపతులు వ్యవహారించారు. అనంతరం పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యంనాయుడు మాట్లాడుతు స్వామి అమ్మవార్ల కళ్యాణం అత్యంత వైభవంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. స్వామి అమ్మవారి ఆశీస్సులు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితోపాటు గ్రామ ప్రజలపై ఉండాలని అన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేశారు.




## జడ్‌పీలో అంతర్జాతీయ పర్యావరణం దినోత్సవం వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 5, ప్రభాతవార్త** జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ ఆధ్వర్యంలో, అంతర్జాతీయ పర్యావరణం దినోత్సవం వనమహో త్సవం సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సీఈఓ. విద్యరమ, డిప్యూటీ సీఈవో మోహన్ రావుతో కలిసిచెట్లను నాటడం జరిగింది.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవనం ప్రతి సంవత్సరం జూన్ 5న నిర్వహించబ డుతుంది అని పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన అవసరం, మన భవిష్యత్తు తరాల కోసం ప్రకృతిని కాపాడే బాధ్యత గురించి అవగాహన కలిగించడమే ప్రధాన ఉద్దేశ్యమని అనం అరుణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బక్రీద్ పర్వదినానికి సర్వం సిద్ధం



**నెల్లూరు రూరల్, జూన్ 5, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని బారాషాహీద్ దర్గాలో 7వ తేదీన జరగనున్న బక్రీదు వేడుకలను పురస్కరించుకొని చేయవలసిన ఏర్పాట్లపై నెల్లూరు నగర మునిసిపల్ కమీషనర్ వై.ఓ.నందన్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. పవిత్ర బారాషాహీద్ దర్గాలో బక్రీదు పండుగ సందర్భంగా జరిగే ప్రార్ధ నలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బక్రీదు పండుగ సందర్భంగా పార్థనలు నిర్వహించే భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్న నగర మునిసిపల్ కమీషనర్ వై.ఓ. నందన్‌కి, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. పై కార్యక్రమంలో బారాషాహీద్ దర్గా కమిటీ మెంబర్లు, ముస్లిం మత పెద్దలు, మైనారిటీ నాయకులు, స్థానిక టీడీపీ నాయకులు. పోలీసు, నగర కార్పొరేషన్ అధికారులు, ఎలక్ట్రికల్ శాఖ అధికారులు, పబ్లిక్ హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని బారాషాహీద్ దర్గాలో 7వ తేదీన జరగనున్న బక్రీదు వేడుకలను పురస్కరించుకొని చేయవలసిన ఏర్పాట్లపై నెల్లూరు నగర మునిసిపల్ కమీషనర్ వై.ఓ. నందన్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బారా షాహీద్ దర్గా కమిటీ మెంబర్లు, ముస్లిం మత పెద్దలు, మైనారిటీ నాయకులు, స్థానిక టీడీపీ నాయకులు మరియు పోలీసు, నగర కార్పొరేషన్ అధికారులు, ఎలక్ట్రికల్ శాఖ అధికారులు, పబ్లిక్ హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఈఐఎల్ ఎనర్జీలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్




**ముత్తుకూరు, జూన్ 5, ప్రభాతవార్త** భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి దారుల లో ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ గురువారం తన సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ జన రేషన్ కాంప్లెక్స్‌లో మెగా ప్లాంటే షన్ డ్రైవ్‌ను నిర్వహించి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు ఏపిపిసిబి రీజినల్ ఆఫీసర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు. పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహించడం, కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, పచ్చని భవిష్యత్తుకు దోహద పడటం ఈ చొరవ లక్ష్యమన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కంపెనీ ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ హెడ్ సునీల్ కుమార్ గుప్తా నేతృత్వంలోని ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఉద్యోగులు 1,000 మొక్కలను నాటడానికి కలిసి వచ్చి, పర్యావరణ నిర్వహణ పట్ల కంపెనీ నిబద్ధతను ప్రదర్శించారు. ఈ ప్లాంటేషన్ డ్రైవ్‌లు పచ్చదనాన్ని పెంచడమే కాకుండా భవిష్యత్ తరాల కోసం, అందరికీ ఆరోగ్యకరమైన జీవనానికి దోహదపడతాయని తెలిపారు. కంపెనీ తన కార్యకలాపాల ప్రాంతంలో, చుట్టుపక్కల గ్రామాల్లో ఇప్పటివరకు 12 లక్షల మొక్కలను నాటామని తెలిపారు. ఈ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ద్వారా ఎస్.ఈ. ఐ.ఎల్. ఎనర్జీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం కోసం ఐక్యరాజ్యసమితి థీమ్ (ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం)కు అనుగుణంగా స్థిరత్వం పర్యావరణ పరిరక్షణకు తన అంకిత భావాన్ని పునరుద్ఘాటిస్తుంది. ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఉద్యో గుల బృందం AP కాలుష్య నియంత్రణ బోర్డు మార్గదర్శకత్వంలో మైపాడు బీచ్ శుభ్రపరిచే కార్యకలా పాలను కూడా నిర్వహించింది. ఈరోజు నెల్లూ రు నగరంలో నిర్వహించిన హరిత ర్యాలీలో పాల్గొన్నారు.

## అడుగేస్తే నిర్భందం

### - ప్రశ్నిస్తే కేసులు - ఇది కూటమి ప్రభుత్వ పాలన: మాజీ ఎమ్మెల్యే



**ఆత్మకూరు, జూన్5, ప్రభాతవార్త :** సంక్షేమం, అభివృద్ధికోసం ప్రశ్నిస్తే నిర్బంధం, హామీలు అమలు చేయమని అడిగితే కేసులు, ఇది కూటమి ప్రభుత్వ ఏడాది పాలన అని, ప్రజా సంక్షేమాన్ని మరచి ప్రతిపక్ష నేతలను, సోషల్ మీడియా యాక్టివిస్టులపై రాజకీయ కక్ష తీర్చుకునేందుకే సరిపోతుందని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరుజిల్లా కేంద్ర కారాగారంలో ఉన్న మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని గురువారం ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ములాఖత్‌లో కలిశారు. అనంతరం విక్రమ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి గోవర్ధన్‌రెడ్డిని కలిసి ప్రస్తుతపరిస్థితులను వివరించామన్నారు. ప్రజలే మాజీమంత్రి గోవర్ధన్‌రెడ్డిపై పెట్టిన కేసు అనవసరమనే విషయాన్ని అర్థం చేసుకున్నారని, ఎలాగైనా కాకాణిని అరెస్ట్ చేయాలనే ఉద్దేశంతో ఎ4గా పెట్టి అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. త్వరలోనే గోవర్ధన్‌రెడ్డికి బెయిల్ మంజూరవుతుందని చట్టం గోవర్ధన్‌రెడ్డికి న్యాయం చేస్తుందన్న నమ్మకం తమకుందన్నారు.వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు బుధవారం నిర్వహించిన వెన్నుపోటు దినం నిరసన ర్యాలీలో వైసిపి నాయకులే కాకుండా ప్రజలు సైతం స్వచ్ఛందంగా పాల్గొన్నారని, ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు వారు సైతం తమ వెంట నడిచారన్నారు. కూటమి ప్రభుత్వ పాలన ఇలాగే కొనసాగితే ప్రజలే బుద్ధి చెప్పే రోజు వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి రాష్ట్ర మున్సిపల్ విభాగ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, నోటివినయ్‌కుమార్‌రెడ్డి, తోడేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్‌లో అత్యాధునిక విధానంతో బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్సలు




**నెల్లూరు, జూన్ 5, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరులోని మెడికవర్ హాస్పిటల్, మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో అత్యాధునిక విధానాలతో బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్(ఎముక మజ్జ మార్పిడి) చికిత్సలు అందిస్తున్నట్లు హాస్పిటల్ మెడికల్ అంకాల జిస్టు డాక్టర్ జి.రంగ రామన్ తెలి పారు. బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్స ఎవరికిఅవసరం, దాని ప్రా ముఖ్యత, విధానాలను ఆయన అవగాహన కోసం ప్రజలకు వివరించారు. బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్(ఎముక మజ్జ మార్పిడి) దీన్నే స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అని కూడా అంటారన్నారు. ల్యుకేమియా, లింఫోమా, మైలోమా, ఎప్లాస్టిక్ ఎనీమియా అనే రకాలుగా పిలవబడే బ్లడ్ క్యాన్సర్ రోగులకు బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్సలు చేయాల్సి వస్తుందని తెలియజేశారు. చికిత్సలో భాగంగా బ్లడ్ క్యాన్సర్ కారణంగా దెబ్బతిన్న ఎముక మజ్జను ఆరోగ్యకరమైన స్టెమ్ కణాలతో భర్తీ చేయాల్సి ఉంటుందని, భర్తీ అయిన స్టెమ్ కణాలు కొత్త కణాలను ఉత్పత్తి చేసి దెబ్బతిన్న ఎముక మజ్జ పూర్తి ఆరోగ్యకరంగా మారుతుందని పేర్కొన్నారు. ల్యూకేమియా రక్తంలోని బ్లడ్ క్యాన్సర్లలో ఆక్యూట్, క్రానిక్ ల్యుకేమియా క్యాన్సర్లలో కీమోథెరపీ, రేడియేషన్ థెరపీలు ఎముక మజ్జను దెబ్బతీస్తాయని వారికి బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్స అందిస్తే వారికి మజ్జ ఆరోగ్యకరంగా మారుతుందని డాక్టర్ రంగ రామన్ వెల్లడించారు. లింఫోమా రక్తంలోని బ్లడ్ క్యాన్సర్లలో కూడా హాడ్జికిన్స్, నాన్‌స హాడ్జికిన్స్ లింఫోమా క్యాన్సర్లలో కూడా కీమోథెరపీ అధిక మోతాదుతో ఇవ్వడ కారణంగా మజ్జ దెబ్బతింటుందని వారికి కూడా ట్రాన్స్‌ప్లాంటేషన్ అవసరం అవుతుందన్నారు. మైలోమా వంటి రకాల్లోని మల్టిపుల్ మైలోమా క్యాన్సర్‌కు ట్రాన్స్ ప్లాంట్ రోగి యొక్క సొంత స్టెమ్ కణాలను ఉపయోగించి ఆటోలోగస్ ట్రాన్స్‌ప్లాంట్ లేదా దాత నుండి సేకరించిన స్టెమ్ కణాలను ఉపయోగించి అల్లోజెనిక్ ట్రాన్స్‌ప్లాంట్ చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. ఎప్లాస్టిక్ఎనీమియా అనే రకం సమస్య ఉన్న వారికి ఎముక మజ్జ తగినంత రక్త కణాలను ఉత్పత్తి చేయలేదని అలాంటి వారికి బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ చికిత్స చేస్తే ఆరోగ్యకరమైన స్టెమ్ కణాలు ఉత్పత్తి అవుతాయన్నారు. సికిల్ సెల్ ఎనీమియా, తలసేమియా వారికే కాకుండా జన్యుపరంగా సోకే రక్త రుగ్మతలకు కూడా ట్రాన్స్ ప్లాంట్ ఉపయోగపడుతుందని డాక్టర్ రంగ రామన్ తెలియజేశారు. బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ చికిత్సలు రెండు రకాలుగా చేస్తారని, ఆటోలో గస్ ట్రాన్స్ ప్లాంట్ ఒకటి, అల్లోజెనిక్ ట్రాన్స్‌ప్లాంట్ మరొకటని వివరించారు. ఆటోలో గస్ ట్రాన్స్‌ప్లాంట్ చికిత్సలో రోగి యొక్క స్టెమ్ కణాలను సేకరించి నిల్వ చేసి, కీమోథెరపి లేదా రేడియేషన్ థెరఫీ తర్వాత నిల్వ చేసిన కణాలను రోగికి తిరిగి ఎక్కిస్తారని అన్నారు. రోగి యొక్క సొంత కణాలను ఉపయోగించడం ద్వారా శరీరం కణాలను స్వీకరిస్తుందన్నారు. అదే అల్లో జెనిక్ ట్రాన్స్ ప్లాంట్ విధానంలో దాత నుండి సేకరించిన స్టెమ్ కణాలతో ఎముక మజ్జను భర్తీ చేస్తామని, ఈ క్రమంలో కణాలను శరీరం చాలా ఆలస్యంగా స్వీకరిస్తుందని పేర్కొన్నారు. బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ చికిత్సలో భాగంగా సేకరించిన స్టెమ్ కణాలను రోగి యొక్క రక్త ప్రవాహంలోకి ఎక్కిస్తామని, తర్వాత ఆ కణాలు ఎముక మజ్జకు చేరుకుని కొత్త కణాలను ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తాయన్నారు. చికిత్స తర్వాత రోగి ఇన్‌ఫెక్షన్ భారిన పడకుండా వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తారని, క్రమంగా శరీరంలో రోగ నిరోధక వ్యవస్థ వేగం పుంజుకుంటుందని డాక్టర్ రంగరామన్ వెల్లడించారు. నెల్లూరు మెడికవర్ హాస్పిటలన, మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్స కోసం ప్రత్యేక యూనిట్ అందుబాటులో ఉందని,యూనిట్ అత్యాధునిక సాంకేతికతతో పాటు అనుభ వజులైన హెమటో- ఆంకాలజిస్టులు, ట్రాన్స్‌ప్లాంట్ నిపుణులు, సహాయ సిబ్బందిని కలిగి ఉందని గుర్తు చేశారు. మెడికవర్‌లో ఇప్పటికే అనేక మందికి ఆటోలో గస్, అల్లోజెనిక్ ట్రాన్స్‌ప్లాంట్ చికిత్సలను విజయ వంతంగా చేశామని వారంతా ఇప్పుడు నూతన జీవితాన్ని ఆరోగ్యంగా గడుపుతున్నారని డాక్టర్ రంగరామన్ వెల్లడించారు. కేవలం మెట్రో సిటీలకే పరిమితమైన బోన్ మారో ట్రాన్స్‌ప్రాంటేషన్ చికిత్సలు మెడికవర్ హాస్పిటల్‌లోఅందుబాటులో ఉన్నాయని, రోగులు మెడికవర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్ర న్యాయ, మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్‌ని కలిసిన మాలేపాటి




**దగదర్తి, జూన్ 5, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ని నంద్యాల లోని వారి కార్యాలయంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవల ప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు గురు వారం మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఇరువురు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు.

## రూరల్ లోచంద్రన్న పల్లెపండుగ

### - అభివృద్ధి మా లక్ష్యం అంటున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, జూన్ 5, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 18 గ్రామాలలో చంద్రన్న పల్లెపండుగ కార్యక్రమం ఈ నెల 6, 7, 8, 9వ తేదీలలో 11 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రజలకు అంకితం ఇస్తున్నట్లు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ ఎమ్ఎల్‌ఏ కార్యాలయంలో నెల్లూరు రూరల్ ఎమ్ఎల్‌ఏ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6, 7, 8, 9 తేదీలలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 18 గ్రామాలలో చంద్రన్న పల్లెపండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా సుమారు 11 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు అంకితం ఇస్తున్నామని చెప్పారు. 6వ తేది ఉదయం 8గం లకు గొల్లకందుకూరు గ్రామంలో ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, ఆ రోజు సజ్జాపురం, కొత్తవెల్లంటి, పాతవెల్లంటి, కందమూరు గ్రామాలలో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. 2వ రోజు 7వ తేది దొంతాలి, ఆమంచర్ల ఉప్పుటూరు, సౌత్మాపూరు, 3వ రోజు 8వ తేదీ కలివెలపాళెం, పెనుబర్తి, మాదరాజుగూడూరు, కాకుపల్లి, 4వ రోజు 9వ తేది ములుమూడి, కొమ్మరపూడి, కొండ్లపూడి, పొట్టేపాళెం గ్రామాలలో చంద్రన్న పల్లెపండుగ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎక్కడికక్కడ ప్రజలను భాగస్వామ్యులను చేస్తామని, తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనుల జాతర కొనసాగుతుంది అని చెప్పారు. ఒకపక్క సంక్షేమ కార్యక్రమాలు, మరోపక్క అభివృద్ధి కార్యక్రమాలు మరోపక్క ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ వస్తూ, అద్భుతమైన రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేస్తూ, రాష్ట్ర దశ, దిశ మార్చే పోలవరాన్ని పరుగులు పెట్టిస్తూ, మన బిడ్డల ఉద్యోగాలకోసం పారిశ్రామిక పెట్టుబడులు ఆకర్షిస్తూ, అన్నిరకాలుగా ఆంధ్రప్రదేశ్ను ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉండాలి. 9వ తేది ఉదయం 9 గంటలకు పొట్టేపాళెం గ్రామంలో చంద్రన్న పల్లెపండుగ కార్యక్రమాన్ని ముగిస్తామన్నారు.